# స్వాంతన

బి.ఆర్.కె.వి. భాస్కరరావు




ఆ దృశ్యాన్ని చూసేసరికి నా కళ్ళు చెమర్చాయి. బాధతో హృదయం విలవిల్లాడిపోయింది. కొద్దిసేపు నా నోట మాట పెగల్లేదు.

"అదేవిటి నాన్నా! ఏదో విలువైన వస్తువు చేజారినట్టుగా అలా అయిపోయారేమిటి? ఆఫ్టాల్ మడత మంచమేగా?"

శంకరం మాటలకు బాధొచ్చింది. కోపంగా వాడి వైపు చూశాను. మారు మాట్లాడకుండా స్టోర్ రూం లోంచి బయటకు వచ్చి హాల్లో ఉన్న సోఫాలో చతికిలపడ్డాను. నాలోని శక్తంతా ఒక్కసారిగా నిర్వీర్యమయినట్టనిపించింది.

"మావయ్యగారూ! కాఫీ తీస్కోండి" అంటూ శకుంతల తెచ్చిచ్చిన కాఫీని తీసుకుని తాగకుండా ఎదురుగా ఉన్న టీపాయ్ పై ఓ మూలగా పెట్టాను.

తెలియని బాధేదో గుండెను మెలిపెట్టేస్తోంది. సోఫాలో అలాగే వెనక్కి వాలిపోయాను. చాలా సేపటికి తల పైకెత్తి చూశాను. ఎదురుగా ఉన్న సోఫాలో శంకరం, శకుంతల కూర్చుని వున్నారు. వారి ముఖంలోని టెన్షన్‌ను గమనించాను.

ఎప్పుడు వచ్చి కూర్చున్నారో తెలియదు. హరి, రేణు నా చెరో వైపు కూర్చుని ఉన్నారు. బిక్కుబిక్కుమంటూ నా వైపు చూస్తున్నారు. వాళ్ళిద్దర్ని అలా చూసే సరికి జాలేసింది నాకు. వెంటనే "అదేమిట్రా నా వంక అలా చూస్తారేమిటి? ఏమయ్యింది మీకు?" అని ఆప్యాయంగా అడిగేసరికి...

"తాతగారూ!" అంటూ ఇద్దరో చెరో భుజంపై వాలిపోయారు. దాంతో ధైర్యం వచ్చిన శంకరం లేచి "అదేమిటి నాన్నా! అంతలా భయపెట్టేశారు. మీకేదో అయ్యిందని హడలిపోయాం. అయినా ఆ వెధవ మడతమంచం విరిగిపోయినందుకే అంత బాధపడాలా?" అంటూ బయటకు వెళ్ళిపోతున్న శంకరాన్ని చూసేసరికి నాకు బాధ రెట్టింపయ్యింది. స్వాంతన లేని అతని మాటలు నా గుండెలో ఈటెల్లా దిగాయి.

"తాతగారూ! ఎందుకలా అప్‌సెట్ అయ్యారు? ఆ మడతమంచం అంటే మీకు అంత ఇష్టమా? దాని మీద పడుకుంటే అంత బాగుంటుందా?" అంటూ మమతానురాగాల గురించి తెలియని వయసున్న రేణు ప్రశ్నించేసరికి "చాలా బాగుంటుందమ్మా" అని హుషారుగా సమాధానమిచ్చాను.

"మరయితే మొన్న మమ్మీ ఆ మంచాన్ని విరగ్గొట్టించి స్టోర్ రూమ్‌లో ఎందుకు పడేసింది?" హరి ప్రశ్న గుండెను పిండేసింది.

"ఆ మంచం చేయించి చాలాకాలం అయ్యింది కదా! బహుశా మీ అమ్మ దాని మీద పడుకుంటే విరిగిపోయిందేమో?" మనసును సమాధానపర్చుకుంటూ జవాబిచ్చాను.

"అదేమి విరిగిపోలేదు తాతాగారూ! లాస్ట్ సన్డే అమ్మ ఫ్రెండ్స్ వచ్చారు. వాళ్ళు హాల్‌లో ఉన్న మీ మడతమంచాన్ని చూసి ఇంత కాస్ట్‌లీ ప్లేస్‌లో ఈ ఓల్డ్ మంచం ఎందుకు పెట్టారు? తీసిపడేయండి అన్నారు. ఆ సాయంత్రం మేము చూస్తుండగానే మమ్మీ ఆ మడత మంచాన్ని పనివాడి చేత విరగ్గొట్టించి స్టోర్ రూమ్‌లో పడవేయించింది" అంటూ అసలు నిజాన్ని చెప్పింది రేణు.

అంతలో శకుంతల భోజనానికి పిలిచేసరికి బరువెక్కిన హృదయంతో వెళ్ళి భోజనాన్ని ముగించాను.

నాకు కేటాయించిన గదిలోకి వెళ్ళి పడుకున్నాను. సింగిల్ కాట్. కుషన్ బాగానే ఉన్నా నిద్ర రాలేదు. ముళ్ళమీద పడుకున్నట్టనిపించింది. నా మడతమంచం మీద పడుకుని ఎన్నాళ్ళయ్యిందో?

"ఆరు నెలలు... " అంటే మాటలు కావు.

హైద్రాబాద్‌లో ఉన్న చిన్నకొడుకు ప్రసాద్ ఇంటిదగ్గర ఉన్నా నా ధ్యాసంతా ఈ మడతమంచం మీదనే ఉండేది. ఆరు నెలలు అక్కడ గడిపి వచ్చిన నాకు ఈ సంఘటన ఓ చేదు నిజం. తెలియని బాధతో నిద్ర రాక అటు యిటు దొర్లుతున్నాను. గతంలో అయితే మడతమంచం పైన పడుకుని అటు ఇటు దొర్లుతూ ఉంటే వచ్చే శబ్దానికి నిద్ర పట్టేది. లాలిపాట లాంటి ఆ శబ్దం దూరమయ్యింది.

మరపురాని గతం నా మనసును నలభై సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్ళింది.

విశాఖ పోర్టులో రోజువారీ కూలీగా పనిచేసే నాకు సత్యవతితో పెళ్ళయ్యేసరికి స్వంత ఇల్లు కూడా లేదు. కనీసం మంచం కూడా లేదు. అద్దెకు ఉంటున్న గదిలో తుంగ చాప, దుప్పటి, తలదిండు వుండేవి.

చదువులేని నేను అమ్మా, నాన్నలకు భారం అవకుండా చిన్నప్పుడే విశాఖ వచ్చిన నాటి నుండి నేటి వరకు పోర్టులోనే పనిచేయసాగాను. నా తోటి కూలీ కూతురే సత్యవతి.

సత్యవతి చూడడానికి పెద్ద అందగత్తె కాకపోయినా బాగానే ఉంటుంది. పెళ్ళయి మొదటిసారిగా నా గదిలోకి వచ్చిన సత్యవతి సిగ్గుపడలేదు. నా వైపు అదోలా చూడలేదు. తన ఇంట్లో ఎవరైనా చిన్నపిల్లలు చిందరవందర చేసిన వస్తువుల్ని సర్దినట్లుగా ఉన్న నాలుగు వస్తువుల్ని అందంగా అమర్చింది. ఎంచేతనో ఆమెను చూస్తుంటే నాకు కొత్తగా అనిపించలేదు. ఆమె కూడా నా పట్ల అలాగే ప్రవర్తించింది. అందుకే కాబోలు నా మనసులోని కోరికను మరునాడే సత్యవతికి చెప్పాను. విని ఆశ్చర్యపోయింది. పగలబడి నవ్వింది. నాకు సిగ్గనిపించింది.


"ఈ మాత్రం కోరిక తీర్చుకోవడానికి ఇంతకాలం ఆగాలా? ఈ సరికే ఒక మడతమంచం కొనుక్కోవచ్చు గదా?" అంది సత్యవతి.

"కొనుక్కోవచ్చు. కాని నాకు మాత్రం ఆ మడతమంచాన్ని మన గదిలోనే తయారు చేయించుకోవాలనేదే సంకల్పం" అన్నాను.

"అలాగే. రేపే వడ్రంగిని పిలవండి" అనేసరికి నాలోని ఉత్సాహమంతా ఉవ్వెత్తున ఎగిసిపడింది కడలి తరంగంలా. మరునాడు వడ్రంగి వచ్చి మడతమంచం చెయ్యడానికి అయ్యే ఖర్చుని చెప్పేసరికి అంతవరకు ఉన్న ఉత్సాహం కాస్తా నీరుగారిపోయింది. నా పరిస్థితిని గమనించిన సత్యవతి దగ్గరకు వచ్చి "ఎంత అవుతుంది?" అని అడిగింది.

"యాభై రూపాయలు అవుతాయట. నా దగ్గరేమో ఇరవై రూపాయలే ఉన్నాయి" అన్నాను నిరుత్సాహంగా.

సత్యవతి వెంటనే లోపలకు వెళ్ళి తన చెవి





## హిందీ కోచింగ్

**స**ల్మాన్ ప్రస్తుత ప్రేయసి, బాలీవుడ్ న్యూ హీరోయిన్‌కు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. కతరీనా కైఫ్‌కు హిందీ మాట్లాడ్డం బొత్తిగా రాదు. హిందీ భాషను అస్సలు అర్థం చేసుకోలేదు. దీనితో ముఖేష్‌భట్ తన సినిమా 'సాయా'లో నుండి తీసేసి తారావర్మను పెట్టుకున్నాడు. ఒకే ఒక్క రోజు షూటింగ్‌లో పాల్గొన్న కతరీనా కైఫ్‌కు భాషా సమస్య మూలంగా నటించలేకపోయిందిట. అర్థం చేసుకున్నా పర్వాలేదు, మాట్లాడలేకపోతే 'రాజ్'లో బిపాసా బసుకు చెప్పించిన విధంగా డబ్బింగ్ చెప్పించే వాళ్ళం. అస్సలు అర్థం చేసుకోలేకపోతే ఏం నటిస్తుంది అని ఇండస్ట్రీ సభ్యులు వాపోయారట. సల్మాన్ తన ప్రేయసికి ప్రేమ పాఠాలు చెప్పకపోతే హిందీ పాఠాలు చెప్పవచ్చు కదా. ఇక లాభంలేదని కతరీనా కైఫ్ హిందీ కోచింగ్ ఇచ్చేవారి వేటలో పడిందట. పాపం కతరీనా...!

కమ్మలు, ముక్కు పుడక తీసి ఇచ్చింది. వద్దని చెప్పినా వినని సత్యవతి కోరిక మేర వాటిని తాకట్టు పెట్టి యాభై రూపాయలు తెచ్చాను.

రెండ్రోజుల్లోనే మంచం తయారైనా సత్యవతిని బాధ పెట్టి ఈ పని చేసినందుకు నా మనసు బాధపడసాగింది. నా రూంలో తొలిసారిగా మంచం. అందులోనూ నాకిష్టమైన మడతమంచం. దాని వంక చాలాసేపు అలా చూస్తూనే ఉన్నాను. అంతేకాని కూర్చోవడంలేదు.

నా వ్యవహారాన్ని గమనించిన సత్యవతి దగ్గరకు వచ్చి తీసుకువెళ్ళి కొత్త మడతమంచం మీద కూర్చోబెట్టింది. కిర్రుమంది. లేవబోయాను. వద్దని వారిస్తూ భుజాలమీద చేతులు వేసి కూర్చోబెట్టి "లేవకండి. మీరు ఈ మంచం మీద పడుకున్నప్పుడల్లా వచ్చే ఆ శబ్దానికి నేను ఎక్కడున్నా మీకు గుర్తుకు రావాలి" అనేసి తను నా ప్రక్కన కూర్చుంది.

"పడుకోనా?" అని అభ్యర్థిస్తూ అడిగేటప్పటికి సత్యవతి కళ్ళల్లో నీళ్ళు చిప్పిల్లాయి.

"హాయిగా పడుకుని తీపి కలలు కనండి" అందామె కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ.

ఆ రోజు పనికి వెళ్ళకుండా పెందరాళే భోంచేసి పడుకున్నాను. సత్యవతి ప్రక్కనే పడుకుంది. ఒకరికొకరు తగులుతూ ఉంటే వింతగా ఉంది నాకు. ఆనందమో, సంతోషమో తెలియని స్థితి నాది. ఈ నాలుగు రోజుల్నుంచి చాపమీద ఇద్దరం చెరో మూల పడుకునేవాళ్ళం విసిరేసిన బట్టల మూటల్లా. సత్యవతి నా వైపు తిరిగి పడుకున్నప్పుడు ఆమె నుంచి వచ్చే వెచ్చని శ్వాసకు నా ఛాతీ మీద రోమాలు కదులుతూ గిలిగింతలు పెట్టాయి.

ఆనాటి నుంచి ఆ మడతమంచం మా జీవితంలో ఓ భాగస్వామిగా మారిపోయింది. అలకలు, కోపాలు, తాపాలు వంటివి ఉదయం నుంచి సాయంత్రం లోపు మా యిద్దరి మధ్యన చోటు చేసుకున్నా రాత్రయ్యే సరికి మా మడతమంచం ఇద్దర్నీ దగ్గరకు చేర్చి వాటిని పోగొట్టేది. ఒక్కోసారి మరీ కోపం వచ్చి సత్యవతి చాప వేసుకుని క్రింద పడుకుంటే నేను మంచంమీద పడుకుని అటు ఇటు దొర్లేవాడిని. దాంతో వచ్చిన శబ్దాన్ని భరించలేని సత్యవతి వచ్చి నా ప్రక్కన పడుకునేది.


శంకరం, ప్రసాద్ పుట్టినా మేం ఇద్దరం కలిసి ఆ మంచం మీదనే పడుకునేవాళ్ళం.

కాలగతిలో కుర్రాళ్ళు పెరిగి పెద్దయి బాగా చదివి శంకరం వైజాగ్‌లోనే బ్యాంక్ ఆఫీసర్‌గా స్థిరపడడం, ప్రసాద్ హైద్రాబాద్‌లో కంప్యూటర్ ఇంజనీర్‌గా నివాసమేర్పర్చుకున్నాడు.

మూడో కాలు రావడానికి సిద్ధంగా ఉన్న సమయంలో సత్యవతి చనిపోవడం నాకు కోలుకోలేని దెబ్బే. ఆమె చనిపోయినా నేను మడతమంచం మీద పడుకుని అటు ఇటు దొర్లేటప్పుడు వచ్చే

## బెంగాలీ మోజు

**బా**లీవుడ్ హీరోయిన్లకు బెంగాలీ సినిమాలపై మోజు పుట్టింది. ఐశ్వర్యారాయ్ రితుపర్ణో ఘోష్ సినిమా సైన్ చేసింది. ఆ తరువాత అదే బాటలో ఊర్మిళ పయనిస్తోంది. ఇప్పుడు రీసెంట్‌గా సుస్మితాసేన్, టబు, రియాసేన్‌లు మాత్రమేకాక చివరికి మాధురీ దీక్షిత్ కూడా బెంగాలీ చిత్రాల్లో నటిస్తున్నారు. ఇకపై హిందీలో కంటే బెంగాలీ చిత్రాల్లో బాలీవుడ్ హీరోయిన్లు ఎక్కువగా కనిపిస్తారన్న మాట. బెంగాలీ బాబులను తమ అందచందాలతో అలరించటానికి హిందీ హీరోయిన్లు తెగ ఉత్సాహం చూపిస్తున్నారు.






**"గయ్యాళి అత్తల బాధ' అనుభవించే కోడళ్ళకు "మోక్షమార్గం" చూపించేవి?**

దోడ్లో నుయ్యా ఇంట్లో కిర్సనాయిలూ!

✣ ✣ ✣

**సినిమాలకు "సెట్టింగ్"లు దేనికి?**

నిర్మాతల చేత "అయ్యబాబోయ్" అనిపించడానికి!

✣ ✣ ✣

**జైల్లో "ఖైదీలు" ఎందుకు?**

మంత్రుల "సభలు" కళకళలాడటానికి!

✣ ✣ ✣

**"జైళ్ళు" దేనికి?**

"చిప్పకూడు" తినిపించడానికి!

✣ ✣ ✣

**"మధ్యాహ్న భోజన పథకం" ఎందుకు?**

"ఓట్లు" రాబట్టుకోడానికి!

✣ ✣ ✣

**"చిత్తు కాగితాల వ్యాపారం" ఎక్కడ బాగా సాగుతుంది?**

"పత్రికా కార్యాలయాలు" వుండే వీధిలో!

✣ ✣ ✣

**"వరల్డ్ బ్యాంక్" ఎందుకు?**

అప్పులిచ్చి "వడ్డీలు" గుంజడానికి!

✣ ✣ ✣

**అందరికన్నా గొప్ప "ఘనుడు" ఎవరు?**

"ముక్కు"కు తగలకుండా ముక్కున ఉన్న "నత్తు"ను "బాణం"తో కొట్టేవాడు.

✣ ✣ ✣

**"మంచినీళ్ళ"కి కూడా "రేటు" పలికేది ఎప్పుడు?**

పాలల్లో వాటిని కలిపినప్పుడు!

✣ ✣ ✣

**రాష్ట్రాలకు "మంత్రివర్గం" దేనికి?**

నెలనెలా "జీతాలు" తీసుకోడానికి! ❃

శబ్దానికి గుర్తుకువచ్చేది. సత్యవతి మరణించాక నాకు భోజన సౌలభ్యం కోసం ఇద్దరు కొడుకులు నన్ను చెరో ఆరు నెలలు పంచుకున్నారు. నాతో పాటుగా నా మడతమంచాన్ని కూడా పంచుకున్నారు. అది పెద్దాడికి వచ్చింది.

అలవాటు పడిన పరిసరాలతో పాటుగా నాకిష్టమైన మడతమంచం ఉండటంతో పెద్దాడి దగ్గర గడిపిన ఆరు నెలలు బాగానే గడిచాయి. చిన్నాడి దగ్గరే ఆరు యుగాలుగా గడిచాయి. తీరా వచ్చేసరికి ఈ దుస్సంఘటన ఆదిలోనే ఎదురయ్యింది.

"తాతగారూ! మమ్మీ టీ తాగమంది" అని రేణు వచ్చి పిలిచేసరికి వాస్తవంలోకి వచ్చాను. రేణు చేతిలోని గ్లాసు అందుకున్నాను. రేణుకు చాలా వరకు సత్యవతి పోలికలు వచ్చాయి.

వారం రోజులు గడిచాయి. నాలోని మార్పును గమనించిన కొడుకు, కోడలు హాస్పిటల్‌కు తీసుకెళ్తామన్నా నేను వెళ్ళలేదు. నా బాధ వాళ్ళకు తెలుసు. కాని పంతం. ఆ మాటకొస్తే నాకూ పంతమే.

ఇహ ఆ ఇంట్లో ఉండాలనిపించలేదు. ఎక్కడికైనా వెళ్ళిపోదామనిపించింది. నా వస్తువేదో నా నుంచి దూరమైనట్టు అన్పించింది.

మరునాటి మధ్యాహ్నం రేణు ఏడుపు వినిపించడంతో పడుకున్నవాడినల్లా లేచి వెళ్ళాను. శకుంతల రేణును కొడ్తోంది. నేను అడ్డం వెళ్ళి రేణును దగ్గరకు తీసుకుని "ఏంటమ్మా? ఈ పని? పిల్లల్ని అంతలా కొడ్తే ఏమవుతారు?" అని అడిగేసరికి

"మీకు తెలియదు మావయ్యగారూ! ఈ మధ్యన దీనికి పొగరెక్కింది. ఎదురు సమాధానం కూడా చెప్తోంది" అంది కోపంగా.

"సరేలేవమ్మా! ఈ వయసులో వీళ్ళకి పొగర్లు ఏం తెలుస్తాయ్?" అంటూ ఏడుస్తున్న రేణును నా గదికి తీసుకువచ్చి ఓదార్చి విషయం ఏమిటని అడిగాను. చెప్పలేదు. బ్రతిమలాడినా చెప్పలేదు.

ఆ రాత్రి నిద్రపోయే సమయానికి రేణు వచ్చి లేపడంతో లేచాను. రేణు చేతిలో మట్టి డిబ్బి ఉంది. నాకేమీ అర్థంకాలేదు.

రేణు నా ప్రక్కగా కూర్చుని "తాతగారూ! ఈ డిబ్బిలో బోలెడన్ని డబ్బులు ఉన్నాయి. మమ్మీ ఇచ్చిన కాయిన్స్ దీన్లో దాచాను. వాటితో నా కిష్టమైన పట్టు పరికిణీ కొనుక్కుందామని అనుకున్నాను. ఛ్. పాపం! మీరు మడతమంచం పోయిందని చాలా అప్‌సెట్ అయ్యారుగా. అందుకే ఈ డబ్బులు మీరు తీస్కోండి. మళ్ళీ కొత్త మడతమంచం చేయించుకోండి. మమ్మీ మళ్ళీ కాయిన్స్ ఇస్తుందిగా. వాటితో నేను తర్వాత పట్టు పరికిణీ కొనుక్కుంటాలెండి. ఎంచక్కా మీరు మళ్ళీ మడతమంచం చేయిస్తే ఇద్దరం దాని మీద పడుకుందాం. దాని మీద పడుకుంటే బాగుంటుందని అన్నారుగా. అందుకే ఈ డిబ్బి తీసుకువచ్చాను. తీస్కోండి. మధ్యాహ్నం నేను మమ్మీతో ఈ డిబ్బి మీకిస్తానంటే వద్దంటూ కొట్టింది. అందుకే మమ్మీ పడుకున్నాక తీసుకువచ్చాను. ఇదిగో..." అంటూ తన చేతిలోని డిబ్బిని నా చేతిలో పెట్టింది.

నేను చేష్టలుడిగి అలాగే ఉండిపోయాను. కళ్ళ వెంట నీళ్ళు వర్షించాయి. రేణును దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాను ప్రేమతో. స్వాంతనతో నిండిన రేణు మాటలతో నా హృదయం తేలికపడింది. ఆ రాత్రి నాకు నిద్ర బాగా పట్టింది.

❃